
# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

శనివారం | 17 మే 2025 | పేజీలు 8


ప్రైమార్క్ కబ్జాను తప్పించే.. డైవర్షన్ నాలా, సంతకాలు చేయడమే తరువాయి.. అధికారుల (నమూనా) స్కెచ్..



- బహుదూర్‌పల్లి బాబాఖాన్ చెరువు నాలా ప్రైమార్క్ కబ్జా కథకంచికేనా..?
- పాత నాలాను కబ్జాదారులకు ధారాదత్తం చేస్తూ..! నాలా డైవర్షన్ ప్రక్రియకి అర్థం..?
- రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండిఏ ముడుపులకి కట్టుబడి నాలా అలైన్‌మెంట్‌లో మార్పులా..?
- ఇందులో నాలా కబ్జాదారుడు "ప్రైమార్క్‌పై చర్యలు ఎక్కడ ఉన్నాయి..?
- హైలెవెల్ పలుకుబడికి ఉంటే అధికార దుర్వినియోగానికి పాల్పడతారా..?
- హైకోర్టులో కేసు తేలలేదు..! హైడ్రా విచారణ ముగియలేదు..!
- ఇరిగేషన్ ఎన్‌వోసి ఇవ్వకుండానే, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఎలా సాధ్యం..?
- ప్రభుత్వ శాఖల తప్పు మీద తప్పు.. విల్లా వాసులకు తప్పని ముప్పు..
- రెవెన్యూ,ఇరిగేషన్ అండతో ఉన్న నాలా పూడ్చేశారు.. కొత్త నాలా కోసం ప్రయత్నాలు..
- కబ్జాలు సహించమన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ మౌనం..! దేనికి సంకేతం..?
- బాబాఖాన్ లేక్ఐడి నెం.2859 చెరువును శాశ్వతంగా బొంద పెట్టారా..?
- ప్రైమార్క్ కబ్జాలపై చర్యలు తీసుకోకుండా అడ్డు పడుతున్నదెవరు..?
- బాధితుల సమస్య పరిష్కరించడం అంటే..! ప్రైమార్క్‌కి సహకరించడమా..?

# ప్రైమార్క్ కబ్జాకు..! హెచ్ఎండిఏ ఆమోదముద్ర..!

## ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ దేనికి సంకేతం..

బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్ఐడి నెంబర్ 2859 చెరువు నాలాను భూస్థాపితం చేసిన ప్రైమార్క్ నిర్మాణ సంసకు అధికారులు లొంగిపోయారా..? అన్ని శాఖల అధికారులు ఏకథాటిగా సహకరిస్తున్నారని తేటతెల్లం అయింది.. 17 గుంటలు (2000 గజాలు) చెరువు నాలా స్థలం కబ్జా చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.. అధికారుల సర్వే నివేదికలు ఉన్నాయి.. అయినప్పటికీ కబ్జాకు గురైన నాలా ఆక్రమణపై చర్యలు తీసుకోకుండా..!నాలాను విల్లాల మీదుగా దారి మళ్ళించడం వెనుక సూత్రదారులు ఎవరు..? హైకోర్టుకు వెళ్ళిన విల్లావాసులను కక్షసాధింపుగా శిక్ష విధిస్తున్నారా..? చిన్నపాటి నాలా ఆక్రమణలను కూడా సహించబోమన్న హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ప్రైమార్క్ విషయంలో మౌనం దేనికి సంకేతం..? ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఏమైనా ఉందా..? మరోవైపు హైకోర్టు కేసు తేలలేదు, హైడ్రాకు అప్పగించిన విచారణ పూర్తి కాలేదు.. హెచ్ఎండిఏ ఏ ధైర్యంతో "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేసింది.?ప్రైమార్క్ నాలా కబ్జాపై ఇక చర్యలు తీసుకునేది లేదని హెచ్ఎండిఏ "ఓసి" జారీతో స్పష్టతను ఇచ్చిందా..? లేక 2019లో సర్వేయర్ తప్పుడు స్కెచ్ మ్యాప్ (నాలా చూపించకుండా) ఆధారంతో "హెచ్ఎండిఏ" అనుమతుల జారీని, సక్రమం చేసుకోవడానికి ఇప్పుడు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీ చేసిందా..? హైకోర్టును ధిక్కరించింది అనడంలో తప్పేముంది..? నాలా కబ్జా పరిష్కరించాలని హైడ్రాను ఆదేశించిన హైకోర్టుకు, హెచ్ఎండిఏ ఏం సమాధానం ఇవ్వబోతుంది..? ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీతో ప్రైమార్క్ నిర్మాణ సంస్థకు క్లియరెన్స్ ఇచ్చినట్టేనా..? ఈ మాత్రం దానికి హైకోర్టు ఆదేశాలతో, హైడ్రా విచారణ ఎందుకు..? హైడ్రా సందర్శనలు హైకోర్టును ఆశ్రయించిన బాధితుల ఉపశమనం కోసమేనా..? భవిష్యత్తులో చెరువులు, సర్‌ప్లస్ నాలాల కబ్జాలకు ఇదే తీరును (నాలా డైవర్షన్ ప్రక్రియ) కొనసాగిస్తారా..? పలుకుబడి ఉన్న బడా నిర్మాణ సంస్థలకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందా..?ప్రైమార్క్ కబ్జా బరితెగింపుకు అధికారుల బహిరంగ సహకారంపై "పెన్ పవర్" దినపత్రిక ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 16 :

-2లో




బహుదూర్ పల్లి లేక్ఐడి నెం.2859 చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్లు..

## వేసవి సెలవుల్లో.. ఉపాధ్యాయులకు
# శిక్షణా తరగతులు..
### కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- మేడ్చల్ జిల్లా నాచారంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణా కార్యక్రమం..
- ఆధునిక యుగంలో విద్యాబోధన సామర్థ్యాన్ని పెంపొందించే శిక్షణ..
- విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్‌డేట్ కావాలి..
- విద్యార్థులకు తగ్గట్టుగా విద్యను అందించడమే ఉపాధ్యాయుల గొప్పతనం..



-3 లో


## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్..
# టాస్క్ ఫోర్స్ దాడులకు సిద్ధంగా ఉండండి



హైదరాబాద్ పెన్ పవర్:నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో శుక్రవారం (మే 16) వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వానకాలం పంటలకు సన్నద్ధమవ్వాలని అధికారులను

-4 లో

# ప్రైమార్క్ కబ్జాకు..! హెచ్ఎండిఏ ఆమోదముద్ర..!





ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద ఉన్న బాబాఖాన్ చెరువు నాలా ఇదే..(ఫైల్‌ఫోటో)




ప్రైమార్క్ నాలా కబ్జాతో..! శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి వరద ఉధృతి.. 2023 సెప్టెంబర్ 5న ఇలా.. (ఫైల్‌ఫోటో)



2025 ఏప్రిల్ 4న, ప్రైమార్క్‌ను కాపాడేందుకు.. శ్రీరామ అయోధ్య విల్లాల మీదుగా, ఇరిగేషన్ నాలా డైవర్షన్ పరిశీలన..



OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY TG-bPASS
OCCUPANCY CERTIFICATE

Application No. 013796/OC/HMDA/3089/MED/2023 19/03/2025

| | | | |
|---|---|---|---|
| Proceedings No: | 007572/OC/HMDA/MED/2025 | Occupancy Issued Date: | 19 March, 2025 |
| Building Permit No: | 034566/MED/R1/U6/HMDA/25022020 | Building Permit Date: | 24 December, 2020 |
| Ref: | Building Commencement Notice submitted by the Applicant | | 24 December, 2020 |
| | Building Completion Notice submitted by the Applicant | | 13 December, 2023 |

The Owners/Builder/Developer /Licensed Architect/Engineer / Structural Engineer have given the Building Completion Notice that the building has been completed as per the specifications of Sanctioned Plans and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective Municipal Act and Building Bye Laws/Rules issued by the Govt.
**This is to certify that the building has been inspected and is declared fit for occupation.**

| | | | | |
|---|---|---|---|---|
| A | NAME OF THE OWNER/Developer | M/s PRIMARK PROJECTS PVT. LTD. Rep. by Mr. Borra Sambasiva Rao | | |
| B | LOCATION OF THE PROPOSED SITE | | | |
| 1. | Plot No. | 182,183,184,186,187,188,189,191,192,193,208, 209 & 210 | 2. Sanctioned Layout No. / LRS No. | |
| 3. | Survey No. | 182,183,184,186,187,188,189,191,192,193,208, 209 & 210 | 4. Village | Bahadurpally |
| 5. | Mandal | DundigalGandimaisamma | 6. District | Medchal-Malkajgiri |
| 7. | Premises / Door No. | | 8. Road/ Street | Destature, Primark Constructions, Bahadurpally |
| 9. | Locality | - | 10. Zone | Zone-1 Medchal |
| 11. | Town / City | | 12. Ward No. | Dundigal |

| | | | | | |
|---|---|---|---|---|---|
| C | DETAILS OF THE COMPLETED BUILDING | | | | |
| 1 | Building Permit / Proceedings No. | | 034566/MED/R1/U6/HMDA/25022020 | Date | 24 December, 2020 |
| 2 | a | Due date for completion of the Building | | 13 December, 2024 | |
| | b | Date on which completion notice submitted | | 13 December, 2023 | |
| | c | Whether it is completed within the stipulated time | | YES | |
| | d | If, No the fine collected (Rs) | | - | |
| 3 | Site Area (m2) | As per Documents | As per submitted Plan | Road Widening Area | Net Area |
| | | 20,278.31 | 19,785.97 | 492.34 | 19,785.97 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| D | BUILDING WISE DATA | | | | |
| Building Name | | Building Name Club | | | |
| 4 | No. of Floors | Cellar | Stilt | Ground | Upper Floor |
| a | As per Sanctioned Plan | 1 Celler | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |
| b | As per Completed Building Plan | 1 Celler | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |

హైకోర్టు కేసుతేలక ముందే.. ప్రైమార్క్ నిర్మాణాలకి హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ.. ఇదే..


**తప్పుడు అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు..! 2001లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో ఉన్న నాలాలు..! 2019 వరకు భౌతికంగా ఎలా మాయమయ్యాయి..? బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్‌లో బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 188, 189, 191, 210 మీదుగా ఉన్న నాలాను దుండిగల్ సర్వేయర్ ఎందుకు చూపించలేదనే ప్రస్తావన ఏది..? హెచ్ఎండిఏ అనుమతులు మంజూరులో, ఇరిగేషన్ అభ్యంతరం ఏది..? హెచ్ఎండిఏ సైట్ వెరిఫికేషన్‌లోనూ నాలా ప్రస్తావన లేకపోగా అనుమతులు జారీ..? 2023లో పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలతో.. రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వేలో 17 గుంటలు (2000 గజాలు) కబ్జాలో ప్రైమార్క్ నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించిన అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదు..? ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణం సాఫీగా కొనసాగటానికి సహకరించడంలో ఆంతర్యం..? తీసుకున్న ముడుపులకు ఉడతభక్తిని ప్రదర్శించారా..? పాలకుల మెప్పు పొందడానికి సిఫార్సులకి ప్రాధాన్యత ఇచ్చారా..? అటు హైకోర్టు ఆదేశాలకు, ఇటు ప్రజల నమ్మకాలు వమ్ము కాకుండా హైడ్రా కమీషనర్ చర్యలు ఉండాలని కోరుకుంటున్నారు.**





హైకోర్టు ఆదేశాలతో మార్చి 13న ప్రైమార్క్ కబ్జాను పరిశీలించిన.. (ఫైల్‌ఫోటో)

- మొదటి పేజి తరువాయి

శతాబ్ద చరిత్రను కలిగి ఉన్న బహుదూర్‌పల్లి లేక్‌ఐడి నెం.2859 చెరువుకు సంబంధించిన వందల ఏళ్ళనాటి సర్‌ప్లస్ నాలా "17 గుంటల స్థలాన్ని (2000 గజాలు) పూడ్చేయడమే గాక..! 88 ప్లాట్‌లు గల ఒక హైరైజ్ టవర్(ఎ-బ్లాక్) నిర్మించిన ప్రైమార్క్ నిర్మాణ సంస్థకే ధారాదత్తం చేసేందుకు పావులు కదుపుతున్న యంత్రాంగం..? "నాలా డైవర్షన్" ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుందని, శతాబ్దపు నాలా అలైన్‌మెంట్ మార్పులతో స్పష్టమవుతుంది..? అధికారుల కమిట్‌మెంట్ వ్యవహారంతో, కొందరు రైతులు భూములు కోల్పోయే అవకాశం లేకపోలేదు.. రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండిఏ శాఖలు ఈ విధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడటం దేనికి సంకేతం..? తీసుకున్న ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారా..? ప్రైమార్క్ నిర్మాణ సంస్థ సుమారు రూ.60 కోట్లు విలువైన 88 ప్లాట్‌లు ఉన్న హైరైజ్ టవర్ (ఎ-బ్లాక్)ను కాపాడేందుకు, మూడు శాఖల తాపత్రయం దేనికి..? సామాన్యుడిన సైతం వదలని అధికార యంత్రాంగం..! ప్రైమార్క్ బడా నిర్మాణ సంస్థకి సహకరించడానికి ఇంతలా ఉబలాటం ఎందుకు..? అధికారానికి మచ్చతెచ్చే విధంగా, చట్టాలను ధిక్కరించి వ్యవహరిస్తున్నారా..? అధికార యంత్రాంగం తప్పు చేస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినపాలు సరిచేయాలి..! కానీ అదే పాలకుల సిఫార్సులతో, ప్రైమార్క్ నిర్మాణ సంస్థకి అనుకూలంగా "హెచ్ఎండిఏ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" ఇవ్వడం నియంతృత్వ విధానాలకు దారితీస్తుందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..





2019లో దుండిగల్ సర్వేయర్ నాలా చూపించకుండా ఇచ్చిన తప్పుడు స్కెచ్ మ్యాప్..




2023లో మరో సర్వేయర్ 17 గుంటల నాలాపై ప్రైమార్క్ టవర్‌లు ఉన్నట్టు స్కెచ్ మ్యాప్..

## నాలా "అలైన్‌మెంట్‌లో" మార్పు..! నమూనా సర్వే మ్యాప్ సిద్ధం..!

మూడు శాఖలు చేసిన తప్పులను, సక్రమం చేసేందుకు, సంబంధిత అధికారులు తీవ్ర కృషి చేస్తున్నారు.. వందేళ్ళ చెరువు నాలా కబ్జాను ప్రైమార్క్‌కి ధారాదత్తం చేసే యోచనతో, నాలా "అలైన్‌మెంట్‌ను" మార్చేందుకు శ్రీకారం చుట్టారు..! స్థానికుల ఆరోపణలకు బలం చేకూరే విధంగా, ప్రైమార్క్ నిర్మాణ సంస్థకి లబ్ధి చేకూర్చడానికి సరికొత్త "నమూనా సర్వే మ్యాప్"ను సిద్ధం చేశారు..! ఇక మూడు శాఖల అధికారులు ఆమోదించి "సంతకాలు" చేయడమే తరువాయి.. ఈ వ్యవహారంలో హైకోర్టును ధిక్కరించే విధంగా నాలా కబ్జాపై చర్యలు ఉండబోతున్నాయా..? చట్టాలు తెలిసిన సంబంధిత అధికారులే జిగ్‌జాగ్ ఆకారంలో..! నూతన నాలాను సృష్టించడానికైనా సిద్ధపడిన అధికారులు, ప్రైమార్క్‌కి సహకరించడానికే కదా..? ప్రజలకు ఇబ్బందులు తలపెట్టే విధంగా, అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులను, విధుల నుంచి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని బాధితులు వేడుకుకుంటున్నారు..



# వేసవి సెలవుల్లో... ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

## కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..



- మేడ్చల్ జిల్లా నాచారంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణా కార్యక్రమం..
- ఆధునిక యుగంలో విద్యాబోధన సామర్థ్యాన్ని పెంపొందించే శిక్షణ..
- విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు అప్‌డేట్ కావాలి..
- విద్యార్థులకు తగ్గట్టుగా విద్యను అందించడమే ఉపాధ్యాయుల గొప్పతనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 16:** ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ యుగంలో విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ పరంగా విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమని తాము ఎప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు.. తరగతి గదిలో విద్యార్థులు అందరు ఒకేలా నేర్చుకోలేరు, వారికి ఎలా అవసరమో ఆ విధానాన్ని గ్రహించి విద్యనందించడమే ఉపాధ్యాయుల గొప్పతనమని కలెక్టర్ కొనియాడారు.. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఇన్‌స్టాల్ చేసుకొని నేర్చుకోవాలని ఉపయోగించుకోవాలన్నారు.. ఈ శిక్షణలో భాగంగా ఎన్ని పద్ధతుల్లో శిక్షణ ఇవ్వగలరో అన్ని పద్ధతులు తెలుసుకొని విద్యార్థులకు అవసరమైన విధంగా భోధించాలన్నారు జిపిటియాప్ వినియోగించుకొని విద్యారంగాన్ని మరింత మెరుగుపరచాలని, అందుకు అనుగుణంగా ఈ టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు.. టెక్నాలజీ ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు.. టెక్నాలజీ విషయంలో మనకంటే పిల్లలే ముందున్నారన్నారు.. ఈయాప్ ద్వారా ప్యానల్‌ను ఎలా ఉపయోగించాలి, కంటెంట్‌ను స్పష్టంగా ఎలా తెలియజేయాలి అనే అవగాహన పెంచుకోవాలని సూచించారు.. మన పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఇవ్వడం మనందరి బాధ్యత అని కలెక్టరు అన్నారు. విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.. అదేవిధంగా విద్యార్థుల పఠనస్థాయిని పెంచాలన్నారు.. ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను వినియోగించుకొని, వీటి పై మీ అనుభవాలు, ఆలోచనలు, సలహాలు, సూచనలు తప్పనిసరిగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ కోరారు.. అనంతరం ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయుల అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఉప్పల్ తహసీల్దారు వాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# కలెక్టర్‌లతో మంత్రి ఉత్తమ్.. వీడియో కాన్ఫరెన్స్..

## యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై సమీక్ష..



వీడియో సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 16:** ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై కలెక్టర్‌లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.. యాసంగి లోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి 60.14 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనాకు.. 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.. ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.. 2023 రబీ సీజన్‌లో మే15 నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ఈ రబీ సీజన్‌లో అదే మే 15 నాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.. మునుపెన్నడూ లేని రీతిలోపెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్ళకు 8,348 కొనుగోలు కేంద్రాలు.. 2021-22 రబీ సీజన్‌తో పోలిస్తే ఈ రబీ సీజన్‌లో అధికంగా 1,739 కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో కొనుగోలు కేంద్రాల పెంపు చేయడం జరిగిందన్నారు.. ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు..

రైతు సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతుల అభీష్టానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కలెక్టర్‌లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని సూచించారు.. రానున్న 10, 12 రోజులు కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్ర స్థాయిలో లోపాలు గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, నిజానిజాలు ప్రజలకు బహిర్గతం చేసి రైతులకు భరోసా కల్పించడంలో కలెక్టర్‌లు చొరవ తీసుకోవాలన్నారు..

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం, ఇంఛార్జీ అదనపు కలెక్టర్ హరిప్రియ, జిల్లా సివిల్ సప్లై జిఎం సుగుణబాయి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

---

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్.. టాస్క్ ఫోర్స్ దాడులకు సిద్ధంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చూడాలని చెప్పారు. నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కల్తీ విత్తనాల వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలని ఆదేశించారు. సరిహద్దుల్లో విత్తన రవాణాపై నిఘా పెంచాలని.. రాష్ట్రవ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ దాడులకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

---

# కలలో కూడా ఊహించలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ భారత జట్టుకు చేసిన కృషికి ఫలితం లభించింది. ముంబై క్రికెట్ అసోసియేషన్ రోహిత్ భారత క్రికెట్ కు చేసిన సేవలకు గాను గుర్తింపుగా వాంఖడే స్టేడియంలోని ఒక స్టాండ్ కు తన పేరును పెట్టారు. శుక్రవారం (మే 16) సాయంత్రం 4:30 గంటలకు వాంఖడే స్టేడియంలో కొత్తగా పేరు మార్చబడిన మూడు స్టాండ్‌లను ప్రారంభ వేడుకలు స్టార్ట్ అయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రోహిత్.. తన స్పీచ్ ద్వారా ముంబై క్రికెట్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపాడు. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. “ఇలాంటి ఒక రోజు వస్తుందని నేను ఎప్పుడూ కలలో కూడా ఊహించలేదు. చిన్నప్పుడు నేను ముంబై, ఇండియా తరపున క్రికెట్ ఆడాలని అనుకున్నాను. కానీ వాంఖడే స్టేడియంలో నా స్టాండ్ ఉంటుందని కలలో కూడా ఊహించలేదు”. అని రోహిత్ ఈ వేడుకలో చెప్పుకొచ్చాడు. వాంఖడే స్టేడియంలోని దివేచా పెవిలియన్ లెవల్ 3 పేరును రోహిత్ శర్మ స్టాండ్ గా మార్చి సొంత స్టేడియంలో హిట్ మ్యాన్ కు ఘనమైన నివాళి ఇచ్చారు.వాంఖడేలో ఇప్పటికే స్టాండ్‌ల పేరు పెట్టబడిన సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్, విజయ్ మర్చంట్ వంటి దిగ్గజాల సరసన రోహిత్ చేరాడు. గ్రాండ్ స్టాండ్ లెవల్ 3 కి మాజీ బీసీసీఐ అధ్యక్షుడు శరద్ పవార్ పేరును.. అదేవిధంగా గ్రాండ్ స్టాండ్ లెవల్ 4 ను భారత మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ పేరును పెట్టి వారికి అంకితం చేయనున్నారు. గత నెలలో జరిగిన ముంబై క్రికెట్ అసోసియేషన్ 86వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా 2024లో టీ20 వరల్డ్ కప్ గెలవడంతో పాటు 2025 లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. బ్యాటర్ గా మూడు ఫార్మాట్ లలో 19 వేలకు పైగా పరుగులు చేశాడు. ముంబై తరపున హిట్ మ్యాన్ 46 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 17 లిస్ట్ ఏ గేమ్‌లతో పాటు 25 టీ20లు ఆడాడు. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్..


# బ్రహ్మోస్ ముందు చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ జుజూబీ: పరువు తీసిన అమెరికా యుద్ధ నిపుణుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ మిస్సైల్ ముందు చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఏ మాత్రం సరితూగవు. ఈ మాట అన్నది ఏ భారతీయ వ్యక్తో కాదు. స్వయంగా అగ్రరాజ్యం అమెరికాకు చెందిన ఓ యుద్ధ నిపుణుడు. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ బ్రహ్మోస్ ముందు జుజూబీ అంటూ.. భారత మిస్సైల్ సామర్థ్యాన్ని ఆయన ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికాకు చెందిన కల్నల్ (రిటైర్డ్) జాన్ స్పెన్సర్ ఓ భారతీయ నేషనల్ మీడియా ఛానెల్?కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పహల్గాం టెర్రర్ ఎటాక్, ఆపరేషన్ సిందూర్, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణమాలపై మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఎప్పుడైనా, ఎక్కడైనా దాడి చేయగలమనే బలమైన సందేశాన్ని ఇండియా పంపిందన్నారు. పాక్?తో ఉద్రిక్తతల వేళ డిఫెన్స్ అండ్ అటాక్?లో భారత్ స్పష్టమైన ఆధిపత్యం కనబర్చిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.





పాకిస్తాన్ ఉపయోగించే చైనా వైమానిక రక్షణ వ్యవస్థలు, భారత బ్రహ్మోస్ క్షిపణులకు సరితూగవని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్?లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై దాడులకు కోసం భారత్ ఈ మిస్సైల్ ఉపయోగించిదని.. కానీ వాటిని అడ్డుకోవడంలో పాక్, చైనా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ చేతులేత్తేసిందని పేర్కొన్నారు. ఒకే సమయంలో పాకిస్తాన్?లోని వేర్వేరు ప్రాంతాల్లో దాడి చేయడం.. అలాగే పాకిస్తాన్ డ్రోన్ దాడులు, హై-స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంలో భారత్ విజయవంతమైందని ప్రశంసించారు. "చైనా వైమానిక రక్షణ వ్యవస్థలు, క్షిపణులు భారతదేశ వ్యవస్థలతో పోలిస్తే తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నాయి. భారత బ్రహ్మోస్ క్షిపణి చైనా, పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఛేదించింది. పాకిస్తాన్‌లోని ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమనే భారత్ సందేశం స్పష్టంగా ఉంది" అని స్పెన్సర్ పేర్కొన్నారు. పాకిస్తాన్ ఉపయోగించే చైనా వైమానిక రక్షణ వ్యవస్థల్లోకి బ్రహ్మోస్ క్షిపణి చొచ్చుకుపోయే సామర్థ్యం భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యాలకు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్?కు కౌంటర్ గా ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ మెరుపు దాడులు చేసింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతం చేసింది. ఆపరేషన్ సిందూర్ కు ప్రతీకారంగా పాక్ భారత్ పై దాడులకు ప్రయత్నించింది. చైనా, టర్కీకి చెందిన డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులకు ప్రయత్నించింది. పాక్ దాడులకు భారత సైన్యం ఎక్కడికక్కడ సమర్ధవంతంగా ఎదుర్కొంది. ఇదే సమయంలో పాక్ ధీటుగా కౌంటర్ ఎటాక్ చేసింది. పాక్ చైనా నుంచి తెచ్చుకున్న గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం ఆ దేశంలోని పలు ప్రాంతాల్లో డ్రోన్లు, మిస్సైళ్లలతో దాడులు చేసి దాయాది దేశానికి తగిన బుద్ధి చెప్పింది.

## చైనా, థాయ్ లాండ్ లోనూ కరోనా కేసులు : మనకు భయం లేదంటున్న ఇండియా



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆసియా దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. నిన్నటికి నిన్న సింగపూర్, హాంకాంగ్ దేశాల్లో భారీగా పెరిగిన కేసులతో.. ఆయా దేశాలు హై అలర్ట్ ప్రకటించాయి. ఇప్పుడు ఇదే దారిలో చైనా, థాయ్ లాండ్ కూడా చేరాయి. ఆసియాలోని నాలుగు దేశాల్లో కరోనా కేసులు భారీగా వస్తుండటం ఆయా దేశాలను ఆందోళనకు గురి చేస్తోంది. సింగపూర్ లో 14 వేల కరోనా కేసులు నమోదు అయితే.. 30 శాతం మంది ఆస్పత్రిలో చేరి మరీ చికిత్స తీసుకుంటున్నారు. కొంత మంది చనిపోయినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ఈ నాలుగు దేశాల్లో కరోనా కేసులకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.చైనాజి చైనాలో కోవిడ్ సంఖ్యలు మళ్లీ పెరుగుతున్నాయి. ఇటీవలి వారాల్లో టెస్టింగ్ పాజిటివిటీ రేట్లు రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నాయని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. థాయిలాండ్ థాయిలాండ్‌లో ఏప్రిల్‌లో జరిగిన సాంగ్‌క్రాన్ పండుగ తర్వాత కరోనా కేసులు పెరిగాయి.హాంగ్ కాంగ్ ప్రస్తుతం చేస్తున్న కొవిడ్ టెస్టుల్లో అత్యధికంగా పాజిటివ్ రావటంతో కేసులు ఏడాది గరిష్ఠాలకు చేరాయని హాంకాంగ్ అధికారులు చెబుతున్నారు. వైరస్ తీవ్రంగా ప్రభావితం చేసిన కేసులతో పాటు మరణాల సంఖ్య కూడా భారీగా పెరిగిందని డేటా చెబుతోంది. ప్రస్తుతం 70 లక్షల మంది నివసిస్తున్న నగరంలో పరిస్థితులు చేజారి గతంలో స్థాయికి చేరలేదని అయితే కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోందని వెల్లడైంది. శ్వాసకోశ నమూనాలను పరీక్షించడంలో పాజిటివ్‌గా తేలిన వారి శాతం మార్చిలో 1.7% నుంచి 11.4%కి పెరిగింది.
– ఆగస్టు 2024 గరిష్ట స్థాయి కంటే కూడా ఇది ఎక్కువ.
సింగపూర్ సింగపూర్ నగరంలో కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ నెలలో కరోనా కేసులు భారీగా పెరిగినట్లు వెల్లడించింది. మార్చి 3 నాటికి కేసుల సంఖ్య 14వేల 200గా ఉన్నట్లు ప్రకటించింది. రోజూ వైరస్ భారీన పడటం కారణంగా ఆసుపత్రి పాలవుతున్న వ్యక్తుల సంఖ్య 30 శాతం వరకు పెరిగింది. అయితే ప్రస్తుతం సివియర్ కేసుల సంఖ్య చాలా తక్కువగానే ఉందని హెల్త్ అధికారులు వెల్లడించారు

## తెలంగాణలో డైనోసార్ : భూపాలపల్లి జిల్లాలో బయటపడింది అదే.. 23 కోట్ల ఏళ్ల క్రితమే తెలంగాణ చరిత్ర



**హైదరాబాద్ పెన్ పవర్:** 1980లో తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కనుగొన్న మాంసాహార డైనోసార్ ఆనవాళ్లు దాదాపు23 కోట్ల సంవత్సరాల నాటివని సైంటిస్టులు లేటెస్ట్ గా తేల్చారు. అంటే మంచు యుగం ,రాతి యుగం కంటే ముందు.. జురాసిక్ కాలానికి చాలా కాలం ముందు ట్రయాసిక్ యుగం నాటి ఆనవాళ్లు కూడా తెలంగాణలో ఉన్నట్టు తేల్చారు సైంటిస్టులు.ప్రాణహిత-గోదావరి లోయలో ఉన్న అన్నారం గ్రామం సమీపంలో వేమనపల్లిలోని అడవిలో కొన్ని వేల ఏళ్ల క్రితం డైనోసార్లు( రాక్షస బల్లులు) సంచరించినట్లు ఆర్కీ యాలజిస్టులు చెప్తున్నారు. 1980లో మంగెనపల్లి అటవీ ప్రాంతంలో డైనోసార్ అవశేషాలను భూగర్భ, పురావస్తు శాఖ అధికారులు కనుగొన్నారు. 1.4 మీటధ పొడవు. 5.5 మీటర్ల ఎత్తుండే డైనోసార్ అవశేషాలు ఇక్కడ దొరికాయి. దశాబ్దాల నిరంతర పరిశోధనల తర్వాత శాస్త్రవేత్తలు ఇప్పుడు ఈ అవశేషాలు హెర్రెరసారిడే కుటుంబానికి చెందినవని నిర్ధారించారు. ఆ రాక్షస బల్లి వయసు దాదాపు 23 కోట్ల సంవత్సరాల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.దక్షిణ అమెరికా వెలుపల ఈ రకమైన డైనోసార్ ను కనుక్కోవడం ఇదే తొలిసారి. మాలేరి కొండల్లో ఈ డైనోసార్ అవశేషాలు ఉండటంతో ఆ ప్రాంతం పేరుతో పాటు మొదటి సారి ఈ అవశేషాలను గుర్తించిన శాస్త్రవేత్త తారావత్ కుట్టికి గుర్తింపుగా ఈ డైనోసార్ కు మాలేరి రాప్టర్ కుట్టి అని పేరు పెట్టారు.ట్రయాసిక్ కాలంలో వేడి ఎక్కువగా ఉండేదంట. అంటే అంతటి వేడి వాతావరణంలో డైనోసార్ ఎలా అభివృద్ధి చెందిందనేదానిపై సైంటిస్టులు పరిశోధనలు కొనసాగిస్తున్నారు . తెలంగాణలో గుర్తించిన ఈ డైనోసార్ ఆనవాళ్లతో పరిశోధనల్లో మరింత వేగం పెంచవచ్చుని సైంటిస్టులు భావిస్తున్నారు.

# లంగర్ హౌస్ ఫ్లై ఓవర్‌పై పల్టీలు కొట్టిన కారు..





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో కారు బీభత్సం సృష్టించింది. లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ పై కారు పల్టీలు కొట్టింది . మెహదీపట్నం వైపు నుంచి లంగర్ హౌస్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న వ్యక్తికి ఎలాంటి ప్రాణహాని కలగలేదు. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంతో ఫ్లై ఓవర్ పై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కారులో ఉన్న వ్యక్తికి గాయాలు కావడంతో అతడిని ఆస్పత్రికి తరలించారు. నుజ్జనుజ్జ అయిన కారును పోలీసులు క్రేన్ సాయంతో పీఎస్ కు తరలించారు. డ్రైవింగ్ చేసేటపుడు మద్యం సేవించాడా లేక అతి వేగంతో ప్రమాదం జరిగిందా అన్నది తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నారు. హైదరాబాద్ లో ఈ మధ్య ర్యాష్ డ్రైవింగ్ లో చాలా జరుగుతున్నాయి. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు.

# రౌడీషీటర్లు పరివర్తన చెందక పోతే పీడీ యాక్ట్ లను అమలు చేస్తాం..

**హైదరాబాద్ పెన్ పవర్:** గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ. నిరంజన్ రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్ లను కూడా అమలు చేసి సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం నాడు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరు కూడా ముందుకు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండటమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. హిస్టరీ సీటర్లు మారకపోయినట్లేయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది శుభకార్యాలకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# కలలో కూడా ఊహించని ఘటన: యూపీలో టాయిలెట్ సీటు పేలిపోయింది.. ఇది ఎలా జరిగింది.. కారణం ఏంటీ..?




**హైదరాబాద్ పెన్ పవర్:** టాయిలెట్‌కు వెళ్లటం కామన్.. టాయిలెట్ సీటుపై కూర్చోవటం వెరీ కామన్.. అలాంటి టాయిలెట్ సీటు పేలిపోతుంది.. పెద్ద శబ్ధంతో టాయిలెట్ సీటు పేలిపోవటం.. మంటలు రావటం ఏంటీ.. ఆ సీటుపై కూర్చున్న వ్యక్తి 35 శాతం గాయపడ్డాడు.. అసలు టాయిలెట్ సీటు పేలిపోవటం అనేది ఇప్పుడు చాలా పెద్ద చర్చనీయాంశం అయ్యింది. ఇలా ఎలా జరుగుతుంది.. ఎందుకు జరిగింది.. దీనికి కారణం ఏంటీ అనేది అందరిలో ఆసక్తి రేపుతుంది. ఎందుకంటే మనిషి అన్నాక టాయిలెట్ సీటుపై కూర్చోవటం కామన్ కదా..

ప్రభాస్ నటించిన యోగి సినిమాలో బాత్‌రూమ్‌లో బ్లాస్ట్ జరిగి కమెడియన్ వేణు మాధవ్ బ్యాక్ సైడ్ అంతా కాలిపోతుంది గుర్తింది కదా.. సరిగ్గా ఇలాంటి సీనే ఒకటి ఉత్తర ప్రదేశ్‌లో జరిగింది. బాత్ రూమ్‌లో భారీ పేలుడు చోటుచేసుకోవడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వివరాల ప్రకారం.. గ్రేటర్ నోయిడా సెక్టార్ 36లో అషు (20) అనే యువకుడు ఫ్యామిలీతో కలిసి నివసిస్తున్నాడు.

రోజు మాదిరిగానే ఉదయం లేవగానే అషు తన ఇంట్లోని వెస్ట్రన్ స్టైల్ టాయిలెట్?కు వెళ్లాడు. లోపలికి వెళ్లి ఫ్లష్ బటన్ నొక్కిగానే టాయిలెట్ సీటు పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే మంటలు చేలరేగాయి. ఈ ప్రమాదంలో అషు ముఖం, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. టాయిలెట్?లో భారీ పేలుడుతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు.. వెంటనే గ్రేటర్ నోయిడాలోని గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (జిమ్స్)కు బాధితుడిని తరలించారు. అషుకు 35% కాలిన గాయాలు అయినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే.. టాయిలెట్?లో మొబైల్ ఉపయోగించడంతోనే ఈ బ్లాస్ట్ జరిగినట్లు స్థానికులు అంటుండగా.. వీటిని బాధితుడి తండ్రి తోసిపుచ్చారు. ఆ సమయంలో అషు బాత్ రూమ్ లోకి ఫోన్ కానీ మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరం కానీ తీసుకువెళ్లలేదని క్లారిటీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న మురుగు మూసుకుపోవడం వల్ల టాయిలెట్ బౌల్ లోపల మీథేన్ వాయువు పేరుకుపోయి ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని అన్నారు. ఈ ఘటనపై స్థానికవాసి హరీందర్ భాటి స్పందిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ పైపులు పాతవి. అంతేకాదు వాటిని సంవత్సరాలుగా శుభ్రం చేయలేదు. మూసుకుపోయిన పైపులు మీథేన్ వంటి ప్రమాదకరమైన వాయువులు పేరుకుపోవడానికి దారితీశాయని అన్నారు. గ్రేటర్ నోయిడా అథారిటీ సీనియర్ మేనేజర్ ఏపీ వర్మ మాట్లాడుతూ.. ఆ ప్రాంతంలోని మురుగునీటి మౌలిక సదుపాయాలను అధికారికంగా తనిఖీ చేశామని.. అక్కడ డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా ఉందని పేర్కొన్నారు. అధికారుల వైఫల్యమేమి లేదన్నారు. మొత్తానికి బాత్ రూమ్?లో బ్లాస్ట్ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఎడాపెడా రియల్టీ ప్రాపర్టీలు కొంటున్న ఎన్ఆర్ఐలు.. షాకింగ్ సీక్రెట్ ఇదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారతదేశంలోని రియల్టీ మార్కెట్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. అదేటంటే విదేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు దేశంలోని ప్రధాన నగరాల్లో ఇళ్లు, ఫ్లాట్లు కొనుగోలు చేస్తున్నట్లు డేటా చెబుతోంది. అయితే ఈ ట్రెండ్ గతంలో ఎన్నడూ చుడనంత వేగంగా దూసుకుపోతోందని గమనించబడింది. ఒక్కసారిగా ఎన్ఆర్ఐలు రియల్టీ మార్కెట్లోకి దూకటం వెనకు కారణం ఏంటనే అనుమానం సామాన్య ప్రజలను వెంటాడుతోంది.

వాస్తవానికి మారిన అంతర్జాతీయ పరిణామాలతో ఇండియాలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రభావితం అవుతోంది. ఇక్కడ ప్రధాన కారణం పడిపోతున్న రూపాయి మారకపు విలువగా వెల్లడైంది. దీంతో అమెరికన్ డాలర్లు, యూరోల్లో తమ సంపాదనను ఎన్ఎఆర్ఐలు ఇండియాకు పంపటం కారణంగా ఎక్కువ రూపాయలు వస్తున్నాయి. దీంతో విదేశీ కరెన్సీల్లో సంపాదిస్తున్న ప్రవాస భారతీయుల డబ్బుకు కొనుగోలు శక్తి పెరిగిపోయింది. దీంతో ఖరీదైన స్థలాలు, ఇళ్లతో పాటు ఫ్లాట్ల కొనుగోలు వారికి అనుకూలంగా మారింది. పెద్ద మొత్తంలో డబ్బును వారు దీర్ఘకాలిక రియల్ ఎస్టేట్ పెట్టుబడులతో ప్రయోజనం పొందాలని భావిస్తున్నారు.

౦అయితే ఈ ధోరణిపై కొందరు నెట్టింట నెగటివ్ కామెంట్స్ చేస్తున్నారు. ఎన్ఆర్ఐల కారణంగా దేశంలో హౌసింగ్, రియల్ ఎస్టేట్ ధరలు భారీగా పెరిగి స్థానిక ప్రజలు కొనలేని స్థాయిలకు చేరుకుంటున్నాయని వాధిస్తున్నారు. అయితే దీనిపై విజ్డమ్ హ్యాచ్ వ్యవస్థాపకులు అక్షత్ శ్రీవాస్తవ్ స్పందిస్తూ.. సమస్యకు మూలకారణం దేశీయంగా తక్కువగా ఉన్న వేతనాలు, ఉద్యోగాల లేమి, ప్రభుత్వ పాలసీలు, అధిక విలువ కలిగిన వ్యాపారాలను ఆకర్షించలేకపోవటం వంటివిగా పేర్కొన్నారు. ఎన్ఆర్ఐలు బలమైన కరెన్సీల్లో సంపాదిస్తున్నందునే భారతదేశంలో రియల్టీ పెట్టుబడులు చేయగలుగుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం తాను నివసిస్తున్న గోవాలో ఎన్ఆర్ఐలు ఎడాపెడా ప్రాపర్టీలు కొంటున్నారని.. వారు కొనగలిగిన స్థాయిలో సంపాదన ఉండటమే దానికి కారణంగా శ్రీవాస్తవ్ అన్నారు. అయితే విదేశాల్లోని ప్రవాస భారతీయులు తమ పెట్టుబడి పోర్ట్ ఫోలియోను డైవర్సిఫై చేసుకోవటంలో భాగంగా ఇక్కడ ఇన్వెస్ట్ చేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో భారతదేశంలోని చాలా మంది ప్రజలు అమెరికా స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్, రియల్ ఎస్టేట్ లలో పెట్టుబడి పెడుతున్నారని కూడా పేర్కొన్నారు. ప్రధానంగా బెంగళూరు, పూణే, నోయిడా వంటి నగరాల్లో లగ్జరీ రియల్టీకి పెరుగుతున్న డిమాండ్ ఎన్ఆర్ఐలు తమ డబ్బును ఇన్వెస్ట్ చేసేందుకు వీలు కల్పిస్తోందని అన్నారు. పైగా ఇక్కడి రియల్టీలో పెట్టుబడులు వారికి అనేక పన్ను ప్రయోజనాలను కల్పిస్తున్నాయని శ్రీవాస్తవ్ వెల్లడించారు.

# పాక్‌కు తుర్కియే అండదండలు.. తెరవెనుక కారణాలు ఇవే!

- పాకిస్థాన్‌కు తుర్కియే చారిత్రక, మతపరమైన బంధాలతో మద్దతు
- భారత్‌తో సరిహద్దు కార్యకలాపాల్లో పాక్ టర్కిష్ డ్రోన్ల వినియోగం
- కశ్మీర్ వంటి అంశాలపై పాక్ వాదనకు అంతర్జాతీయంగా తుర్కియే వంత
- గల్ఫ్ దేశాల ఆధిపత్యానికి పోటీగా ముస్లిం దేశాల్లో పలుకుబడికి యత్నం
- ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాల్లో కీలక ఒప్పందాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది జగమెరిగిన సత్యం. ఈ నేపథ్యంలో, భారత్‌తో చారిత్రకంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, కొన్ని కీలక సమయాల్లో పాకిస్థాన్‌కు తుర్కియే అందిస్తున్న మద్దతు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే ఎందుకు అండగా నిలుస్తోందనేది ఆసక్తికరమైన అంశం. దీని వెనుక అనేక చారిత్రక, సైద్ధాంతిక, వ్యూహాత్మక, భౌగోళిక రాజకీయ కారణాలున్నాయి.

**చారిత్రక, సాంస్కృతిక బంధాలు**

తుర్కియే, పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఒట్టోమన్ సామ్రాజ్యం కాలం నాటివి. బ్రిటిష్ ఇండియాలోని ముస్లింలు (ప్రస్తుత పాకిస్థాన్) ఒట్టోమన్ ఖలీఫత్‌కు విధేయత ప్రకటించారు. ఈ ఉమ్మడి ఇస్లామిక్ వారసత్వం ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంగా సోదరభావాన్ని పెంపొందించింది.

**వ్యూహాత్మక, సైనిక భాగస్వామ్యం**

పాకిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాల్లో తుర్కియే రెండో అతిపెద్ద దేశంగా ఉంది. పాకిస్థాన్ సైన్యాన్ని ఆధునీకరించడంలో, ముఖ్యంగా అత్యాధునిక డ్రోన్లు, నౌకదళ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో తుర్కియే కీలక పాత్ర పోషిస్తోంది. భారత్‌పై సరిహద్దు కార్యకలాపాల్లో పాకిస్థాన్ టర్కిష్ నిర్మిత డ్రోన్లను ఉపయోగించినట్లు ఇటీవలి నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇది వారి మధ్య రక్షణ సహకారం ఎంత లోతుగా ఉందో తెలియజేస్తోంది.

**రాయబార, సైద్ధాంతిక ఏకాభిప్రాయం**

అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ నేతృత్వంలో, తుర్కియే కీలక అంతర్జాతీయ సమస్యలపై, ముఖ్యంగా కశ్మీర్ వివాదంపై పాకిస్థాన్ వాదనకు స్థిరంగా మద్దతు ఇస్తోంది. ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికలపై తరచుగా పాకిస్థాన్ వాదననే ప్రతిధ్వనిస్తోంది. ఇస్లామోఫోబియాను ఎదుర్కోవడం, అంతర్జాతీయంగా ముస్లింల ఐక్యతను ప్రోత్సహించడం వంటి అంశాల్లో కూడా ఇరు దేశాలు సహకరించుకుంటున్నాయి.

**భౌగోళిక రాజకీయ అంచనాలు**

గల్ఫ్ అరబ్ శక్తులు, ముఖ్యంగా సౌదీ అరేబియా, యూఏఈలతో ఉన్న పోటీ కారణంగా కూడా తుర్కియే పాకిస్థాన్‌తో జతకడుతోంది. పాకిస్థాన్, మలేషియా వంటి గల్ఫ్ యేతర ముస్లిం దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా, తుర్కియే ముస్లిం ప్రపంచంలో తన ప్రభావాన్ని విస్తరించుకోవడానికి, ప్రాంతీయ పోటీదారులను సమతుల్యం చేయడానికి ప్రయత్నిస్తోంది.

**నాయకత్వ బంధాలు, ఆర్థిక సహకారం**

ఇరు దేశాల నాయకుల మధ్య బలమైన వ్యక్తిగత సంబంధాలు కూడా ఈ బంధాన్ని పటిష్టం చేస్తున్నాయి. అధ్యక్షుడు ఎర్డోగాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరచుగా ఒకరినొకరు "సోదరులు" అని సంబోధించుకుంటారు. ఎర్డోగాన్ అనేకసార్లు పాకిస్థాన్‌ను సందర్శించి, ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశాలకు సహ-అధ్యక్షత వహించారు. వాణిజ్యం, పెట్టుబడులు, వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని, ద్వంద్వ పౌరసత్వ కార్యక్రమాలను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**ఇంధన, ఆర్థిక రంగాల్లో విస్తరిస్తున్న బంధం**

పాకిస్థాన్ అభివృద్ధి చెందుతున్న ఇంధన రంగంలో తన ఉనికిని పెంచుకోవడానికి తుర్కియే చురుకుగా ప్రయత్నిస్తోంది. టర్కిష్ ప్రభుత్వ రంగ చమురు, గ్యాస్ కంపెనీ టీపీఏఓ (%ూ్రూ%), పాకిస్థానీ సంస్థలతో కలిసి 40 ఆఫ్‌షోర్ ఆయిల్ అండ్ గ్యాస్ బ్లాక్‌ల కోసం ఉమ్మడిగా బిడ్ చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది వారి వ్యూహాత్మక ఇంధన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో, ప్రాంతీయ ఇంధన భద్రతకు దోహదపడటంలో ఒక ముఖ్యమైన అడుగు. మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాల్లో పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలాల్లో (%ాజ్గుం%) తుర్కియే పెట్టుబడులు పెడుతోంది.

**సాంకేతిక, పారిశ్రామిక సహకారం**

ఇంధన రంగంలో నైపుణ్యాన్ని పంచుకోవడానికి, పెట్టుబడులను సులభతరం చేయడానికి తుర్కియే, పాకిస్థాన్ సాంకేతిక కార్యవర్గాలను ఏర్పాటు చేస్తున్నాయి.

రక్షణ సాంకేతిక పరిజ్ఞానంలో జాయింట్ వెంచర్లు, సైనిక పరికరాల సహ-ఉత్పత్తి, సహకార శిక్షణపై దృష్టి సారించి, పాశ్చాత్య సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ, చారిత్రక సంబంధాలు, వ్యూహాత్మక ప్రయోజనాలు, భాగస్వామ్య సైద్ధాంతిక దృక్పథాల ఫలితంగా తుర్కియే పాకిస్థాన్‌కు స్థిరంగా మద్దతు ఇస్తోంది. రక్షణ, దౌత్య సహకారం ఈ బంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. ఈ పరిణామాలు దక్షిణాసియా ప్రాంతంలో భద్రతా సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# భూభారతి సదస్సుల్లో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం అమల్లో భాగంగా పైలెట్ మండలం సైదాపూర్ లోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలను వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సైదాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామపంచాయతీలో, వెన్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైదాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా భూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై అధికారులు పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా ఉంటుందని తెలిపారు. పూర్తి అవగాహనతో దరఖాస్తుల పరిశీలన, విచారణ, పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**,ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో ఒకే రోజు తో మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు.టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నీరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు.

భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని,సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాములు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల్లో పాల్గొని విజయవంతం చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:** సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి మంత్రి పొన్నం పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. తరువాత శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని గ్రామస్థులతో కలిసి రథాన్ని లాగిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. సుందరిగిరి మీసాల వెంకటేశ్వర స్వామి ప్రత్యేకమైన దేవాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి దేవాలయానికి కమిటీ హాల్ కావాలని అడిగారు. కొండపైకి దారి ఏర్పాటు చేయాలని అడిగారు..వర్షం వచ్చినప్పుడు దేవాలయానికి నీళ్లు వస్తున్నాయి ఆ సమస్య పరిష్కారం చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు సంబంధించి నిత్య పూజలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. ప్రజలంతా పుష్కరాల్లో పాల్గొనండి అన్ని ఏర్పాట్లు చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంది పుష్కరాల్లో పాల్గొని విజయవంతం చేయండి. సరస్వతి పుష్కరాలు మన ఉమ్మడి జిల్లాలో ఉన్నాయి. కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి, సరస్వతి కలిసే త్రివేణి సంగమం వద్ద ముఖ్యమంత్రి తో కలిసి పుష్కర స్నానం ఆచరించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకుంటున్న. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

# భూ భారతి సధస్సులో పాల్గొననున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**భూభారతి సధస్సులో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లా బుగ్గారంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించనున్నారు.జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలాన్ని భూ భారతి కార్యక్రమం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం ఎంపిక చేయగా ముగింపు కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని జిల్లా అధికారులు తెలిపారు.

శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లలోని వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో జగిత్యాల రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.

శనివారం ఉదయం 9 గంటలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి బుగ్గారం చేరుకొని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో జరిగే భూ భారతి అవగాహన సధస్సులో పాల్గొని రైతుల నుండి మంత్రి విజ్ఞప్తులు స్వీకరిస్తారు.

రెవెన్యూ సధస్సులో మంత్రి తో పాటు విప్ లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల



ఆర్డీఓ. మధుసూదన్, బుగ్గారం, ధర్మపురి తహసీల్దార్లు మాజీద్,కృష్ణచైతన్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లను, సభా స్థలిని విప్ లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు.

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహా రెడ్డి, బుగ్గారం, ధర్మపురి ఎస్సైలు శ్రీధర్ రెడ్డి,పులిచర్ల ఉదయ్ కుమార్,బుగ్గారం ట్రైని ఎస్సై సతీష్ లు మంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తూ ఏర్పాట్లను బుగ్గారం, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,సంగనబట్ల దినేష్, బుగ్గారం పంచాయతీ కార్యదర్శి అక్బర్ లు పరిశీంచారు.

కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మణ్, సత్యనారాయణ రావు, నర్సాగౌడ్, సిగిరి అంజిత్ కుమార్, శంకర్, జంగా శ్రీనివాస్ లున్నారు.

# వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ యేడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. గత యేడాది తో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2025,26 లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది. 2034..35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది. వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి.రైల్వే లైన్లు, మెట్రో , ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాల ను పరిగణనలోకి తీసుకోవాలి. కొత్త గా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలి.భవిష్యత్తు లో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీ లో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు. హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలి. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలి. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అన్నారు.